సాక్షి
తిరుపతి
శుక్రవారం । 30 । మే । 2025



ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని ఘనంగా నిర్వహించారు. - 8లో



మహా అగచాట్లు

కడపలో జరిగిన టీడీపీ మహానాడుకు బస్సులను తరలించారు. దీంతో ప్రయాణికులు నానాఅగచాట్లు పడాల్సి వచ్చింది. - 8లో



అందుబాటులోకి హైవే

చిత్తూరు–నాయుడుపేట హైవేతోపాటు తిరుపతి–చెన్నై హైవే రోడ్డు పనులు పూర్తయ్యాయి. - 8లో

న్యూస్‌రీల్

ముక్కంటి సేవలో సినీ నటి శ్రియ



ఆలయం వద్ద సినీనటి శ్రియ

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం సినీనటి శ్రియ దర్శించుకున్నారు. ఆమెకు ఆలయాధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆమెను ఆశీర్వదించి, స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాధికారులు పాల్గొన్నారు.

రక్షణ సిబ్బంది అంటే అపార గౌరవం



అభ్యర్థులకు శిక్షణ సర్టిఫికెట్లను అందిస్తున్న జిల్లా కలెక్టర్

రేణిగుంట: రేణిగుంట మండలం, కుర్రకాల్వ సమీపంలోని ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్‌లో డీజీఆర్ ట్రైనీల అవుట్ గోయింగ్ బ్యాచ్ వీడ్కోలు సమావేశంలో గురువారం జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఆయన డీజీఆర్ శిక్షణార్థులనుద్దేశించి మాట్లాడుతూ మాజీ సైనికుని కొడుకుగా రక్షణ సిబ్బంది పట్ల తనకు అపార గౌరవం ఉందన్నారు. అనంతరం ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్‌లో ఆయన అన్ని వంటశాలలు, ప్రయోగశాలలను సందర్శించి, క్యాంపస్ ఆవరణలో ఒక మొక్కను నాటారు. ఇన్‌స్టిట్యూట్ అకడమిక్ హెడ్ డాక్టర్ ఎం.త్రిలోక్ చందర్ తాము అందించే కోర్సులు, హాస్పిటాలిటీ, టూరిజం పరిశ్రమలో విద్యార్థులకు ఉన్న అవకాశాల గురించి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇన్‌స్టిట్యూట్ సిబ్బంది డాక్టర్ లోప్టే దౌలత్‌రావు, చల్లేశ్వర్ రావు, విష్ణు ప్రియాదేవి, నిర్మల్‌శర్మ, మధుసూదన రాజు, బాబు పాల్గొన్నారు.

పలు కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు



ఎన్‌బీఏ గుర్తింపు ధ్రువపత్రాలతో వర్సిటీ అధికారులు

తిరుపతి సిటీ: ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాలలోని పలు కోర్సులకు న్యూఢిల్లీలోని మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలోని 'నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్' సంస్థ గుర్తింపును అందించింది. వర్సిటీలోని ఇంజినీరింగ్ కళాశాలను మే 7, 8, 9 తేదీలలో ఎన్‌బీఏ బృందం పరిశీలించింది. విశ్వవిద్యాలయం నిర్వహించే సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాలను సందర్శించింది. ఈ ఐదు శాఖలకు 2025 నుంచి 2028 వరకు మూడేళ్ల ఎన్‌బీఏ గుర్తింపు పొందినట్టు అనుమతి ఇచ్చింది. ఈ సందర్భంగా వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, అధ్యాపకులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

నాడు



ఎండీయూ వాహనం నుంచి బియ్యం తీసుకుంటున్న కార్డుదారులు

గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని బలంగా నమ్మిన వ్యక్తి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి. సుదీర్ఘ పాదయాత్రలో గ్రామీణుల అవస్థలను అతి దగ్గర నుంచి చూసి చలించిపోయారు. అందుకే అధికారం చేపట్టిన వెంటనే గ్రామ రూపురేఖలు మార్చేశారు. గడపగడపకూ సంక్షేమ పథకాలు అందిస్తూ మన్ననలు అందుకున్నారు. వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రేషన్ నుంచి పింఛన్ వరకు.. సర్టిఫికెట్ల నుంచి.. వైద్యం వరకు అన్నీ స్థానికంగానే అందేలా చర్యలు చేపట్టారు.

నేడు



కూటమి ప్రభుత్వం ఎండీయూ వాహనాలు రద్దు చేయడంతో బియ్యం మూటలు నెత్తిన పెట్టుకుని వస్తున్న కార్డుదారులు

కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది లోనే గ్రామ స్థాయిలో అమలవుతున్న అన్ని పథకాలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి పథకాలను అటకెక్కించింది. కక్ష సాధింపు చర్యలకు ప్రాధాన్యమిచ్చింది. వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని, వేతనాలను రెట్టింపు చేస్తామని నమ్మబలికి చేతులెత్తేసింది. పల్లె వైద్యాన్ని సర్వనాశనం చేసింది. గడపగడపకూ అందుతున్న సంక్షేమ పథకాలన్నింటికీ ఫుల్‌స్టాప్ పెట్టేసింది. పింఛన్ నుంచి.. రేషన్ వరకు ఏ సేవలు పొందాలన్నా సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితిని తీసుకొచ్చింది.

తిరుపతి జిల్లా సమాచారం

మొత్తం రేషన్ కార్డులు	5.90 లక్షలు
ఇందులో గత ప్రభుత్వంలో ఇచ్చిన కార్డులు	42 వేలు
ఏడాదిగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన కార్డులు	నిల్
గత ప్రభుత్వంలో ఇచ్చిన ఆరోగ్య శ్రీకార్డులు	39 వేలు
కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన కార్డులు	నిల్
గత ప్రభుత్వంలో పనిచేసిన వలంటీర్లు	11,500 మంది
కూటమి ప్రభుత్వం వచ్చాక	వలంటీర్ల తొలగింపు

గ్రామాల్లో ప్రభుత్వ పథకాలన్నీ నిర్వీర్యం

- గతంలో గడపదాటని ప్రజలు
- నేడు ఏది కావాలన్నా అవస్థలే
- బియ్యం కావాలంటే ఊరుదాటాల్సిందే
- పింఛన్ కోసం ఎదురు చూపులు
- వలంటీర్, ఎండీయూ ఆపరేటర్ల తొలగింపుతో అష్టకష్టాలు
- కూటమి తీరుపై శాపనార్థాలు పెడుతున్న గ్రామీణులు

గ్రౌండ్ రిపోర్ట్



శ్రీనివాసపురంలో ఓ రేషన్ దుకాణం ముందు బారులు తీరిన కార్డుదారులు

గడప గడపకూ.. పంగనామాలు!

తిరుపతి రూరల్: కూటమి ప్రభుత్వంలో ఏ ప్రభుత్వ పథకం కావాలన్నా గడప దాటి బయటకు వెళ్లాల్సిందే. ప్రభుత్వం నుంచి ఏ సహాయం కావాలన్నా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే. వలంటీర్లను తొలగించడం.. సచివాలయ ఉద్యోగులకు అదనపు సేవలు (సర్వేలు) అంటగట్టడంతో మరిన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు, తొలగింపునకు అవకాశం కల్పించడంతో కార్డుదారులు గ్రామ సచివాలయాలకు వెళుతున్నారు. అక్కడ సర్వర్లు పనిచేయక.. సర్వర్ పనిచేసినా చిన్నపిల్లలు, వయో వృద్ధుల చేతివేళ్లు స్కానింగ్ కాకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు.

మళ్లీ రేషన్ కష్టాలు



గత ప్రభుత్వంలో ఇంటి వద్దకే రేషన్ పంపిణీ జరిగేది. సాఫీగా సాగుతున్న ఎండీయూ ఆపరేటర్ల జీవితాలతో చెలగాటమాడుతోంది. మా కడుపు కొట్టడమే కాకుండా కార్డుదారులు రేషన్ సరుకుల కోసం అవస్థలు పడేలా చేసింది.
– పీ.సుబ్రమణ్యం, వెంకటగిరి, ఎండీయూ వాహన ఆపరేటర్

మానసికంగా వేధిస్తున్నారు



మా ఆస్తిలో ఉన్న చింత చెట్టు కోసం ఎనిమిది నెలలుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా. చివరికి ఆ చింత చెట్టు నరికేశారు. ఉమ్మడి ఆస్తికి చెందిన సర్వే నం.1276లో భూమిలోని చెట్టును ఎలా నరికేస్తారని నిలదీస్తే అక్రమ కేసుల్లో ఇరికించారు. రికార్డులు తారుమారు చేసి నన్ను మానసికంగా వేధిస్తున్నారు. – పురుషోత్తంరెడ్డి, మారసానివారిపల్లి, చిన్నగొట్టిగల్లు మండలం

అర్హత ఉన్నా పింఛన్ లేదు



భర్త మృతి చెంది ఏడాది దాటినా పింఛన్‌రాలేదు. ఒకవైపు వృద్ధాప్య పింఛను అందుకునే వయసు వచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించ లేదు. దరఖాస్తు చేసుకునేందుకు కూడా వీలు లేదంటున్నారు. అన్ని అర్హతలు ఉన్నా పింఛను లేకపోవడంతో జీవనం దుర్భరంగా ఉంది. – నీలం లక్ష్మమ్మ, రామలింగాపురం, గూడూరు మండలం

నా భర్తకు పింఛన్ ఇప్పించండయ్యా



నా భర్త పేరు శ్రీనివాసులు. వయసు మీదపడి నా పింఛన్ ఇవ్వలేదు. అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. గతంలో వలంటీర్లే అన్నీ చూసేవారు. మా వీధిలోకి వచ్చి అర్హులైన వారికి పింఛన్లు ఇప్పించారు. ఏ ఇబ్బందీ ఉండేది కాదు. ఇప్పుడు అన్నీ అవస్థలే. – శ్యామలమ్మ, తిరుపతి

గ్రామ స్థాయిలో వైద్యం దూరం



గత ప్రభుత్వంలో 104 వాహనం ద్వారా గ్రామ స్థాయిలోనే వైద్యమందేది. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో దీర్ఘకాలిక జబ్బులకు సంబంధించి అవసరమైన మందులను అందజేసేవారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటన్నింటికీ స్వస్తి పలికింది.
–మురళి, వరదయ్యపాళెం మండలం

జగనన్న పాలనలో గడపగడపలో ఆనందం



ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ ఇస్తున్న వలంటీర్



గత ప్రభుత్వంలో కరోనా సమయంలో ఇంటింటికీ వెళ్లి మందులు పంపిణీ చేస్తున్న వలంటీరు

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పల్లె ప్రగతిపై దృష్టి సారించారు. గడపగడపకూ సంక్షేమ పథకాలు అందించేందుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే ప్రతి 50 ఇళ్లకు ఓ వలంటీర్‌ను ఏర్పాటు చేశారు. ప్రతినెలా ఒకటో తేదీ తెల్లవారు జామునే ఇంటి తలుపు తట్టి పింఛన్ ఇచ్చే కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. రేషన్ కార్డుదారుల ఇంటి గుమ్మం ముందే రేషన్ అందించేందుకు ఎండీయూ వ్యవస్థకు పురుడుపోశారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు ఆరోగ్య శ్రీసేవలను విస్తరించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచారు. గ్రామాల్లో దీర్ఘకాలిక రోగులు అవస్థలు పడకుండా ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను మెరుగుపరిచారు. వైద్యులు 24 గంటలూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. మహిళాభ్యున్నతికి రాయితీ రుణాలు అందించారు. పేదవారికి కార్పొరేట్ స్థాయి విద్యను అందించారు. అమ్మ ఒడి, వసతిదీవెన, విద్యాదీవెన పథకాలను పకడ్బందీగా అమలు చేశారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి మండల కేంద్రాల్లో మెగా జాబ్ మేళాలను ఏర్పాటు చేశారు. ఒక్కటేమిటి గ్రామ స్థాయిలో ఏ అవసరం వచ్చినా వెంటనే పరిష్కారమయ్యేలా వ్యవస్థలను తీర్చిదిద్దారు.

అన్ని పథకాలు ఇంటి వద్దకే



గతంలో ప్రభుత్వ పథకాలన్నీ మా ఇంటికే వచ్చేవి. ఇప్పుడు రేషన్ కార్డులో పేరు చేర్చుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నా. గ్రామ సచివాలయానికి పసిబిడ్డతో వచ్చా. సర్వర్ పనిచేయలేదని, వేలిముద్రలు పడలేదంటున్నారు. విధిలేని పరిస్థితుల్లో ఇంటికెళ్తున్నా. – రాజు, క్రిష్టారెడ్డి కాలనీ, మల్లంగుంట, తిరుపతి రూరల్

గతంలో ఇంటికే రేషన్



గత ప్రభుత్వంలో ప్రతి నెలా ఎండీయూ వాహనాల ద్వారా ఇంటి వద్దకే వచ్చి రేషన్ అందించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రేషన్ దుకాణాలకు వెళ్లి బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోంది. ఆటోలో వెళ్లాలంటే పోను రూ.20, రాను రూ.20 పడుతోంది. వృద్ధుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది.
– తుపాకుల రేణుక, కోటపోలూరు తుపాను సెంటర్ గిరిజన కాలనీ, సూళ్లూరుపేట

వలంటీర్లే తెచ్చి ఇచ్చేవారు



వైఎస్సార్‌సీపీ పాలనకు ఇప్పటి కూటమి పాలనకు ఎంతో వ్యత్యాసం ఉంది. గతంలో వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి సంక్షేమ పథకాలు అందించేవారు. అర్హులైన అందరికీ పథకాలు ఇచ్చేవారు. అంతేకాదు క్షేత్ర స్థాయిలోనే దరఖాస్తులు చేసుకునే సౌకర్యం కూడా ఉండేది. ఇప్పుడు అంతా గందరగోళంగా మారింది.
– మునిబాలాజీ, తిరుపతి

కూటమి పాలనలో తప్పని తిప్పలు



అవిలాల సచివాలయం వద్ద ఖాళీగా ఉన్న ఎండీయూ వాహనం

ప'రేషన్'

తిరుపతి జిల్లా వ్యాప్తంగా 5.9 లక్షల రేషన్ కార్డుదారులు ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుతున్నారు. గత ప్రభుత్వంలో వారందరికీ ఇంటి వద్దకే రేషన్ అందించేవారు. దీని కోసం 369 మొబైల్ రేషన్ డెలివరీ (ఎండీయూ) వాహనాలను సిద్ధం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎండీయూ వాహనాలను రద్దు చేసింది. కార్డుదారులు గ్రామాలు విడిచి పక్క గ్రామాల్లో ఉన్న రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సి వస్తోంది.

దూరమైన ఆరోగ్య సేవలు

కూటమి ప్రభుత్వంలో పల్లె ఆరోగ్యం పడకేసింది. విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో వైద్యులను తొలగించి నర్సులకు బాధ్యతలు అప్పగించింది. మొబైల్ క్లినిక్‌ల ఊసే లేకుండా చేసింది. దీంతో దీర్ఘకాలిక రోగులు అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రస్తుతం మందుల కోసం గ్రామాలను విడిచి మండల కేంద్రాలు, పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

వలంటీర్ వ్యవస్థ రద్దు

కూటమి ప్రభుత్వం వచ్చాక వలంటరీ వ్యవస్థకు మంగళం పాడేసింది. వలంటీర్ల సేవలను ఉపయోగించుకోవడమే కాకుండా వేతనాలు కూడా పెంచుతామని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక వారిని అడ్డగోలుగా తొలగించింది. ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులను నింపిన సేవకులను దూరం చేసింది.



గ్రామ సచివాలయంలో ఆధార్ సేవలు ఎత్తివేయడంతో తిరుపతికి వస్తున్న ప్రజలు

రేపటి నుంచి పింఛన్ల పంపిణీ

తిరుపతి అర్బన్: ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లు ఈ నెల 31 నుంచే పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ గురువారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. జూన్‌లో ఇవ్వాల్సిన పింఛన్లు ఒక్క రోజు ముందే ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నెలకు సంబంధించి 2,60,379 మందికి రూ.117.4 కోట్లు మంజూరు చేశారని తెలియజేశారు. ఉదయం 6.30 గంటలకు పింఛన్‌దారుల ఇంటి వద్దకు చేరుకోవాలని, 7 గంటల నుంచి పంపిణీ చేయాలని ఆదేశించారు. డీఎల్‌డీఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు పింఛన్ల పంపిణీపై పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పింఛన్లు అందించాలని చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

శ్రీవారి దర్శనానికి 18 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. క్యూ కాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిండాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 83,621 మంది స్వామివారిని దర్శించుకోగా 33,445 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి హుండీలో రూ.3.97 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 18 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం లభిస్తోంది.

తొట్టంబేడు రెవెన్యూ కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీ



తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

తొట్టంబేడు: తొట్టంబేడు మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. గతంలో తహసీల్దార్‌గా పరమేశ్వరస్వామి ఉన్న సమయంలో జరిగిన అవకతవకలపై అధికారులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కీలకపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే వారు ఏ విషయం గురించి విచారణ జరిపారనే అంశంపై ఎవరితోనూ ప్రస్తావించ లేదు.

జూన్ 4న వెన్నుపోటు దినం

- భూమన కరుణాకరరెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు నోటికి వచ్చిన అబద్ధపు హామీలు గుప్పించి మోసపూరితంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినంగా పరిగణించుకుందామని చిత్తూరు, తిరుపతి జిల్లాల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. తిరుపతి పద్మావతిపురంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు జూన్ 4వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వెన్నుపోటు దినానికి సంబంధించి నిరసన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఎలాగైనా అధికారంలోకి రావాలన్న దురుద్దేశంతో ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వాటిని తుంగలో తొక్కారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాసంక్షేమం, అభివృద్ధిని పక్కన పెట్టి వైఎస్సార్ సీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ప్రజలకు అందించని ద్రోహి చంద్రబాబు అన్నారు. అందుకే జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినంగా నామకరణం చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ రోజు నిరసన ర్యాలీలు, కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వివిధ సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని భూమన కరుణాకరరెడ్డి పిలుపునిచ్చారు.

హస్తకళ బొమ్మలు లేపాక్షిలో విక్రయం

- చర్యలు చేపడుతామన్న కలెక్టర్
- మాధవమాల కొయ్యబొమ్మల తయారీ యూనిట్ పరిశీలన



కళాకారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

ఏర్పేడు: కొయ్య బొమ్మల తయారీ కళాకారులు సమిష్టిగా ఉండి మాధవమాలను ఒక బ్రాండ్‌గా తయారు చేయాలని, అందుకు హస్తకళ, కలంకారి కళాకారులను ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ప్రో త్సాహం అందిస్తామని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఏర్పేడు మండ లం, మాధవమాలలోని కొయ్యబొమ్మల తయా రీ బాలాజీ ఉడ్ కార్వింగ్ ఆర్టిజన్ మ్యూచువల్ సొసైటీ యూనిట్‌ను ఆయన గురువారం సందర్శించారు. కలంకారీ వస్త్రాల తయారీ యూనిట్‌ను ఆయన పరిశీలించారు.

టూల్ కిట్స్ అందజేస్తాం

ప్రస్తుతం చేతి వృత్తి చేస్తున్న వారికి టూల్ కిట్స్ అందజేస్తామన్నారు. వారికి గుర్తింపు కార్డులు, లేపాక్షి వారితో మాట్లాడి విక్రయాలకు చర్యలు తీసుకుంటామన్నా రు. తిరుపతి విమానాశ్రయంలో నామ మాత్రపు ధరతో స్టాల్ ఏర్పాటునకు ఎయి ర్ పోర్ట్ అధికారులతో మాట్లాడి సహకారం అందిస్తామన్నారు. తిరుమలలో షాపులు ఏర్పాటునకు, టీటీడీ కల్యాణ మండపాలలో నామినల్ రేటుకి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసుకునేందుకు టీటీడీ ఈవోతో మాట్లాడుతానన్నారు. కల్లపూడి గ్రామంలోని కళాకారులకు మోటార్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నా రు. ఇళ్లు లేని కళాకారులను గుర్తించి వారికి మూడు సెంట్లు స్థలాన్ని అందించాలని తహసీల్దార్ భార్గవిని ఆదేశించారు. డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు, శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, డీఆర్‌డీఏ ఏపీడీ ప్రభావతి, జిల్లా జీవనోపాదుల అధికారి టీ.ధనంజయరెడ్డి, తహసీల్దార్ భార్గవి, ఎంపీడీఓ సౌభాగ్యమ్మ, వెలుగు ఏరియా కో–ఆర్డినేటర్ వనజాక్షి, ఎస్వీ ఈపీ ఏపీ ఎం దూర్వాసులునాయుడు. ఏపీఎం కోమల, హస్తకళల సెక్రటరీ దశరధాచారి, శ్రీబాలాజీ ఉడ్ కార్వింగ్ ఆర్టిజన్ మ్యూ చువల్ ఎయిర్ కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు లోకనాథ ఆచారి, సెక్రటరీ రాజాచారి పాల్గొన్నారు.



క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై కక్ష సాధింపు



వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఇంటి ముందు గాడి తీస్తున్న దృశ్యం

కలువాయి(సైదాపురం): మండలంలోని తెలుగు రాయపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త పబ్బు వెంకటసుబ్బయ్య పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఈ మేరకు గురువారం స్థానిక పోలీసులు వెంకటసుబ్బయ్య ఇంటి వద్ద గాడి తవ్వించారు. బాధితుడు మాట్లాడుతూ తన ఇంటి ముందు సిమెంట్ రోడ్డుకు ఇరువైపులా గాడి తవ్వించి రాకపోకలకు అంతరాయం కలిగించినట్టు తెలిపారు. రెవెన్యూ, ఎంపీడీ అధికారుల సమక్షంలోనే తెలుగు తమ్ముళ్ల ఒత్తిడి మేరకు పోలీసులు గాడి తీయించారని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే తనను ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు వాపోయారు.

అందుబాటులోకి హైవే

తిరుపతి అర్బన్: నాయుడుపేట–చిత్తూరు హైవే, తిరుపతి–చెన్నై హైవే రోడ్డు పనులు పూర్తికావడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పాయి. నాయుడుపేట–చిత్తూరు హైవే మార్గంలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేశారు. మరోవైపు రైల్వే ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని గురువారం కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు.



టీడీపీ నేతల ఇంటి వద్ద నుంచి మహానాడుకు వెళుతున్న ఆర్టీసీ సర్వీసులు

మహా అగచాట్లు

టీడీపీ మినీ మహానాడు ప్రయాణికులకు శాపంగా మారింది. జిల్లా నుంచి మొత్తం 365 ఆర్టీసీ బస్సులు తరలించారు. ఒక్కో టీడీపీ నాయకుడి ఇంటికి ఒక్కో బస్సును తరలించారు. ప్రయాణికులు గంటల తరబడి బస్టాండ్‌లో నిరీక్షించాల్సి వచ్చింది. ఈ విషయంపై డీపీటీఓను వివరణ కోరగా కడపకు వెళ్లిన బస్సులన్నీ గురువారం రాత్రికి ఆయా డిపోలకు చేరుతాయని చెప్పారు. శుక్రవారం నుంచి అన్ని సర్వీసులు అందుబాటులోకి వస్తాయన్నారు.

– తిరుపతి అర్బన్



తిరుపతి బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

చెర్లోపల్లిలో శతాధిక వృద్ధుడి మృతి

- 43 ఏళ్లు సర్పంచ్‌గా సేవలందించిన వైనం
- నివాళులర్పించిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి



విప్పర్ల రెడ్డెప్ప నాయుడు భౌతిక కాయానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి (ఇన్‌సెట్) విప్పర్ల రెడ్డెప్ప నాయుడు(ఫైల్)

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి గ్రామానికి చెందిన విప్పర్ల రెడ్డెప్ప నాయుడు (103) బుధవారం మృతి చెందారు. 1922లో జన్మించిన ఆయన 103 ఏళ్ల జీవనం సాగించారు. అది కూడా సాదాసీదా జీవితం కాదు.. ప్రజా జీవితం గడిపారు. చెర్లోపల్లి పంచాయతీకి 43 ఏళ్లు సర్పంచ్‌గా సేవలందించిన ఘనత ఆయనది. కొంతకాలం ఆంజినేయ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా కూడా సేవలందించారు. రెడ్డెప్పనాయుడు మరణవార్త తెలుసుకున్న చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెడ్డెప్ప నాయుడు కుమారుడు వాసుదేవనాయుడు, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

- నాయుడుపేట లాడ్జీలో వివాహితులైన ఇద్దరు ఆత్మహత్య



జమ్మల సుబ్రహ్మణ్యం అలియాస్ మణి(ఫైల్)

నాయుడుపేట టౌన్: వివాహేతర సంబంధం రెండు కుటుంబాలను విషాదంలోకి నెట్టింది. ఈ ఘటన గురువారం నాయుడుపేటలో చోటు చేసుకుంది. వివరాలు.. పోలీసుల కథనం మేరకు.. దొరవారిసత్రం మండలం, కుప్పారెడ్డిపాళెం గ్రామానికి చెంది జమ్మల సుబ్రహ్మణ్యం అలియాస్ మణి(38) అదే గ్రామంలో నివాసం ఉంటున్న దేవత శీరిష(35) మధ్య కొన్ని నెలలుగా వివాహేతర సంబంధం ఉంది. మణికి వివాహమై భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వివాదాల కారణంగా భార్య కొన్ని నెలల కిందటే పిల్లలను తీసుకుని రేణిగుంటలోని పుట్టింటికి వెళ్లింది. నాయుడుపేట పట్టణ పరిధిలోని తుమ్మూరుకు చెందిన శీరిష కుప్పారెడ్డిపాళెం గ్రామంలోని తాత ఇంట్లో పుట్టి పెరిగి అదే గ్రామంలో నివాసముంటోంది. ఆమెకు వివాహం కాగా.. భర్త ఆమెను విడిచి పెట్టి వెళ్లిపోయాడు. కొన్ని నెలలుగా మణి, శీరిష మధ్య వివాహేతర సంబంధం కారణంగా ఇరు కుటుంబాల మధ్య వివాదం నడుస్తోంది. బుధవారం సాయంత్రం మణి, శీరిష నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న లాడ్జీలో బసచేశారు. గురువారం ఉదయం లాడ్జి నిర్వాహకులు గదిని ఖాళీ చేయాలని కోరగా.. శీరిష అక్కడి సిబ్బందితో గొడవపడ్డారు. సాయంత్రం వరకు గదిని ఖాళీ చేయకపోవడంతో అనుమానం వచ్చి కిటికీలో నుంచి చూడగా గదిలో ఇద్దరూ విగతజీవులుగా పడి ఉన్నారు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, సీఐ బాబి, ఎస్ఐ ఆదిలక్ష్మి లాడ్జీ వద్దకు చేరుకుని తలుపులు పగులగొట్టి గదిలో పరిశీలించగా.. మణి గొంతు కోసుకుని రక్తపు మడుగులో పడి ఉండడం, శీరిష ఉరేసుకుని ఉండడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరి మధ్య ఏమైనా వివాదాలు చోటు చేసుకుని శీరిష మణి గొంతు కోసి ఆపై ఆమె చున్నీతో ఉరేసుకుని ఉండొచ్చని అనుమానిస్తున్నారు. తిరుపతి జిల్లాకు చెందిన క్లూస్ టీమ్ క్షుణ్ణంగా పరిశీలించింది. ఇద్దరి మృతదేహాలను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇరు కుటుంబాలను పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

దృఢత్వానికి ప్రతీక భారతి అల్ట్రా ఫాస్ట్ సిమెంట్



తాపీ మేస్త్రీలకు ప్రమాద బీమా పత్రాలను అందజేస్తున్న భారతి సిమెంటు టెక్నికల్ మేనేజర్ ఛాయాపతి

కేవీబీపురం: నమ్మకానికి, దృఢత్వానికి ప్రతీకగా భారతి అల్ట్రా ఫాస్ట్ సిమెంట్ నిలుస్తుందని ఆ సంస్థ టెక్నికల్ మేనేజర్ సి.ఛాయాపతి తెలిపారు. గురువారం కేవీబీపురం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్టీల్ అండ్ సిమెంట్ అధినేత వెంకటరత్నం ఆధ్వర్యంలో తాపీ మేస్త్రిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ టెక్నికల్ మేనేజర్ సి.ఛాయాపతి మాట్లాడుతూ జర్మనీ టెక్నాలజీ, రోబోటిక్ క్వాలిటీ కంట్రోల్ ఇంజినీరింగ్ నిపుణుల పర్యవేక్షణలో అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో భారతి అల్ట్రా ఫాస్ట్ సిమెంటును ఉత్పత్తి చేస్తున్నట్టు వెల్లడించారు. టెంపర్ ప్రూఫ్ బస్తాలతో మార్కెట్లోకి వస్తుండడంతో తూకం తగ్గే అవకాశం కూడా ఉండదన్నారు. సిమెంట్ రంగంలో భారతి సిమెంట్ అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. అనంతరం భారతి సిమెంటుకు సంబంధించిన నాణ్యత ప్రమాణాలు, విశిష్టత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. భారతి అల్ట్రా ఫాస్ట్ సిమెంటు తయారవుతున్న విధానం, భవన నిర్మాణ కార్మికులు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. వినియోగదారుల సౌలభ్యం కోసం భారతి సిమెంట్ ప్రతిచోట అందుబాటులో ఉండేలా డీలర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. అనంతరం తాపీ మేస్త్రీలకు రూ.లక్ష ప్రమాద బీమా పత్రాలను అందించారు.

వ్యక్తిత్వ వికాసానికి సర్టిఫికెట్ శిక్షణ

తిరుపతి కల్చరల్: వ్యక్తిత్వ వికాసాన్ని మెరుగు పరుచుకునేలా వివిధ కోర్సుల్లో ఉచితంగా అందిస్తున్న సర్టిఫికెట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సెట్విన్ సీఈఓ కె.మోహన్‌కుమార్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు యువజన సర్వీసుల శాఖ యువతలోని నైపుణ్యాన్ని మరింత పెంచుకునేందుకు వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. అడాప్టబిలిటీ, అనాటికల్ స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లర్నింగ్ స్కిల్స్, కోవుడ్ కంప్యూటింగ్ స్కిల్స్, వైటింగ్ స్కిల్స్ కోర్సులతో పాటు అకౌంట్స్–ఫైనాన్స్, అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్ఆర్, కమ్యూనికేషన్, సైబర్ సెక్యూరిటీ, కస్టమర్ సపోర్టు, హెల్ప్ డెస్క్, డిటిజల్ క్రాప్ సర్వే, ఈవెంట్ మేనేజ్‌మెంట్, ఐటీ వంటి కోర్సుల్లో ఆన్‌లైన్ క్లాసుల ద్వారా శిక్షణ కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం అభ్యర్థులు మై భారత్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకుని శిక్షణ పొందవచ్చని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ అందిస్తామన్నారు. కోర్సుల్లో శిక్షణకు 15 ఏళ్లు పైబడిన వారు అర్హులని, httpr://mybharat.gov.in/yuvarefirter వెబ్‌సైట్‌లో లాగిన్ అయి ఎడమ వైపు పైభాగంలో youth అనే లాగిన్ అయి రిజిస్ట్రేషన్ చేసుకుని ఓపీ చేసి మన జిల్లా పేరులో మీ పూర్తి వివరాలు నమోదు చేసుకుంటే మీ ఆసక్తి కలిగిన కోర్సులలో పూర్తి వివరాలతో మీకు అవసరమైన సమాచారం పొందవచ్చని తెలిపారు.

చెత్త కాల్చినందుకు రూ.50 వేల జరిమానా



రిలాక్స్ మ్యాట్రిసెస్ కంపెనీ వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జిల్లా కలెక్టర్

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం గాంధీపురం గ్రామ పంచాయతీ పరిధిలో జాతీయ రహదారిపై ఉన్న రిలాక్స్ వెల్ మ్యాట్రెసెస్ వారు నిబంధనలకు విరుద్ధంగా కంపెనీ వ్యర్థాలను రోడ్డు పక్కన వేసి కాల్చడాన్ని కలెక్టరు వెంకటేశ్వర్ గురువారం ఉదయం గమనించారు. ఆ పరిశ్రమ యజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంటలార్పించి, జరిమానాకు పంచాయతీ అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ చట్టం కింద సెక్షన్లు 84, 94 మేరకు చెత్త కాల్చిన రిలాక్స్ వెల్ మ్యాట్రెసెస్ వారికి రూ.50వేల జరిమానా విధిస్తూ జిల్లా పంచాయతీ అధికారి సుశీలాదేవి నోటీసులు జారీ చేశారు.

భార్యపై కత్తితో దాడి



తీవ్రంగా గాయపడిన మునిలక్ష్మి

రేణిగుంట: భార్యపై కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. మండలంలోని సూరప్పకశం పంచాయతీ, అల్లికేశం గ్రామానికి చెందిన మల్లికార్జున (61), ముని లక్ష్మి (58) భార్యాభర్తలు. గురువారం ఇద్దరూ ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో భార్య మునిలక్ష్మి మెడపై కత్తితో దాడి చేయడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. గాజులమండ్యం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ మంజునాథరెడ్డి తెలిపారు.

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



సుగంధ ద్రవ్యాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజ స్వామి వారి ఆలయంలో గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో జూన్ 2 నుంచి 10వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాలకు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో స్వామివారి సన్నిధితో పాటు ఆలయ ప్రాంగణంలోని ఇతర ఆలయాల గోడలు, పైకప్పు, పూజాసామగ్రి వంటి వస్తువులను శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను స్వామివారి సర్వదర్శనానికి అనుమతించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మునికృష్ణారెడ్డి, ప్రధాన అర్చకుడు ఏపీ శ్రీనివాస దీక్షితులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల అక్రిడిటేషన్ గడువు పొడిగింపు

తిరుపతి అర్బన్: జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈనెల 31తో ముగుస్తున్న నేపథ్యంలో కార్డుల కాలపరిమితిని జూన్ 1 నుంచి ఆగస్టు 31 వరకు పొడిగించినట్టు కలెక్టర్ వెంకటేశ్వర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు సంబంధిత మీడియా యాజమాన్యం వారు వారి సంస్థలో పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలను జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారికి సమర్పించాలని కోరారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో దెబ్బతిన్న కారు ముందు భాగం

చంద్రగిరి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు.. మండల పరిధిలోని బందార్లపల్లి దళిత వాడకు చెందిన లోకేష్ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రాత్రి పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై తిరుపతి నుంచి బందార్లపల్లికి పయనమయ్యాడు. ఈ క్రమంలో పీలేరు నుంచి తిరుపతికి వస్తున్న కారు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో లోకేష్ తలకు తీవ్ర గాయం కావడంతో పాటు కాళ్లు, చేతులు విరిగిపోయాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తెల్లవారుజామున లోకేష్ మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED STAFF

తిరుపతి నందలి ప్రముఖ కార్పొరేట్ ఫెర్టిలిటీ సెంటర్ నందు పనిచేయుటకు ఈ క్రింది అనుభవం మరియు అర్హత గల సిబ్బంది అర్జెంటుగా కావలెను.

- రిసెప్షనిస్టులు
- ఫార్మసిస్టులు
- కౌన్సిలర్లు
- స్టాఫ్‌నర్సులు
- ల్యాబ్ టెక్నీషియన్లు
- ఫ్లోర్ మేనేజర్లు
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు
- ఆఫీస్ బాయ్స్
- ఫెసిలిటీ మేనేజర్
- ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్

వివరములకు సంప్రదించవలసిన నెంబరు
8099922898 (ఉ.10గం॥ల నుండి సా.6గం॥ల మధ్య)

GOKULA KRISHNA
COLLEGE OF ENGINEERING
SULLURPET - 524 121, Tirupati Dist., A.P.
(Affiliated to JNTU, Anantapur,
Approved by AICTE, & Accredited by NAAC)
Ph : 08623-294233, principal@gkce.edu.in
ISO 9001-2000 ISTE Certified ESTD. 2001

WALK-IN-INTERVIEWS

Wanted Professors/Associate & Assistant Professors in the Department of EEE, ME, ECE, CSE (AI), AI&ML AI&DS, MBA and Humanities & Science (Mathematics, Physics and Chemistry)

Date: 9th June 2025 | Venue: College Campus

Qualifications and Pay scales for the above posts are as per AICTE norms. Interested candidates may drop in your resume to principal@gkce.edu.in

Contact Nos: 8179974369, 9848813706 PRINCIPAL

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

ONE/TWO SITTING
■ One/Two Sitting 10th, Inter, ITI, Degree, B.Tech, Diploma, (4 నెలల్లో పూర్తి చేసే అవకాశం) సంప్రదించండి. Cell: 9393622612

■ ప్రభుత్వ సంస్థల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు, కంప్యూటర్ ఆపరేటర్, Attender, Supervisor, జూనియర్ అసిస్టెంట్లు కావలెను.అన్ని రకాల అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలకు సంప్ర.9121903906.

■ Wanted Primary & Higher Teachers. Telecallers, Marketing Executives, Admission Agents, Computer Asst, Nursing&Computer Sci faculties Contact 82474 57565

■ తిరుపతిలో ప్రముఖ రెస్టారెంట్ కొరకు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 11,000+రూమ్ వసతి, భోజనం. Leaves-2, Contact: 7794955995.

■ గూడూరు నుండి అంకుల్ పాటూరు లిబర్టీ SBQ స్టీల్ ప్లాంట్లకు ఇనోవా కారుకు డ్రైవర్ కావలెను. జీతము 15వేలు. సంప్ర॥ 9908515099, 9502008229

■ కస్సెలబ్రిటీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు, ఆయా, నర్సులు, వంట వారు, RMP&డాక్టర్స్ కావలెను.జీ: 15 వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd 8317512135

Wanted
■ Experienced Marketing Executives for car loans male Salary + Incentives Tirupati Location. Cell: 9030100111.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact 9705444178 9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పరిశీలించిన పిదప ప్రత్యేకంగా నిర్ధారించుకోగా మరింకేదైనా కోరిన సైతం, ప్రకటనదారుల తెలిపే రేటును క్లైయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బుల ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM HOSTEL, TIRUPATI
(Women's University)
Tender Notice (Box Tenders)
TENDER NOTICE - PROVISIONS/ RICE / VEGETABLES & MILK FOR SPMVV HOSTEL

Separate sealed tenders (Box Tenders) along with Tender document fee (TDF) are invited from the Registered Agencies/ firms only in and around Tirupati for supply of the following items. Tenderers have to pay the TDF fee Rs. 1,000/-.

Period of Tender 6 Months (From 1st July 2025 to 31st December 2025)

1.	Rice	- 6 Months	Valid from the date of receipt of the order
2.	Provisions	- 6 Months	
3.	Vegetables	- 6 Months	
4.	Milk	- 6 Months	

TDF by means of DD to be drawn in f/o Registrar, Sri Padmavati Mahila Visvavidyalayam, Tirupati.
Date of issue of Tender Forms : 02-06-2025 to 10-06-2025 (7 Working Days)
Last Date & Time of receipt of Bids : 10-06-2025 before 05.00 P.M
Date & Time of opening of Bids : 12-06-2025 at 11.00 A.M. for all items
Please visit our website www.spmvv.ac.in for details estt./SPMVV Hostel/Tenders/ 2025.
REGISTRAR

HDFC BANK
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్.
బ్రాంచి చిరునామా: 1వ అంతస్తు, శ్రీ హరి టవర్స్, నెం.59బి-1-5/1, మేరీస్ స్టెల్లా కాలేజీ ప్రక్కన, విజయవాడ-520008,
ఫోన్: 0866-2429130. రిజిస్టర్డు ఆఫీసు: హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనాపతి బపట్ మార్గ్, లోవర్ పెరల్ (పడమర), ముంబాయి-400013. CIN: L65920MH1994PLC080618, Website: www.hdfcbank.com

డిమాండ్ నోటీసు
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13 (2) క్రింద.

[illegible]

క్ర.సం.	ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు)	మొత్తం బకాయిలు	డిమాండ్ నోటీసు తేది.	సెక్యూర్డ్ అస్సెట్(లు) / స్థిరాస్తి వివరములు
1	శ్రీ దేరంగుల [illegible] (ఋణగ్రహీత) & శ్రీ దేరంగుల శివ కుమార్ (సహ ఋణగ్రహీత)	ది. 28-ఫిబ్రవరి-2025 నాటికి రూ.69,42,200/- [illegible]	ది. 05-మే-2025	[illegible] ప్లాట్ నెం.17, డోర్ నెం.62/97, ట్రాన్స్ అగ్రిమెంట్ నెం. 1121440324 [illegible] 150 [illegible] తూర్పు: ప్లాట్ నెం.18 గల జాగా, [illegible] ఉత్తరం: ప్లాట్ నెం.26 గల జాగా.
2	శ్రీ [illegible] (ఋణగ్రహీత)	ది. 28-ఫిబ్రవరి-2025 నాటికి రూ.62,39,020/- [illegible]	ది. 05-మే-2025	తిరుపతి జిల్లా, తిరుపతి రెవెన్యూ జిల్లా, తిరుపతి ఉప జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, [illegible] సర్వే నెం.1, [illegible] ప్లాట్ నెం.14 [illegible] దక్షిణం: ప్లాట్ నెం.13 గల జాగా.
3	శ్రీ ఎమ్. శ్రీధర్ బాబు (ఋణగ్రహీత) & మెస్సర్స్ [illegible] (సహ ఋణగ్రహీత)	ది. 28-ఫిబ్రవరి-2025 నాటికి రూ. 1,83,23,130/- [illegible]	ది. 05-మే-2025	చిత్తూరు జిల్లా, తిరుపతి గ్రామీణ తాలూకా, [illegible] సర్వే నెం. 226/1ఎ, 1బి, 2ఎ, 2బి & సర్వే నెం.226/2బి [illegible] సర్వే నెం.226/2బి/2, డోర్ నెం.2-52 [illegible] 3436.108 [illegible] నెం.6393/2018, తేది. 01/12/2018 ద్వారా 69.44 [illegible] నెం.384/2018 తేది. 01/02/2018 ద్వారా 3436.4 [illegible] 69.44 [illegible] 0.71 [illegible] 3436.4 [illegible]

[illegible]

ప్రదేశము : విజయవాడ
తేది : 30-05-2025
సం/- అధీకృత అధికారి
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్